# పాతనగరంలో విజయదశమి వేడుకలు

అబిడ్స్, అక్టోబర్ 24 : విజయదశమి వేడుకలను ప్రజలు వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. విజయదశమి సందర్భంగా ఆయా ఆలయాలో పూజలు జరిగాయి. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో జమ్మి చెట్టుకు పూజలు చేయడం, రావణ దహన కార్యక్రమాలు నిర్వహించారు. రావణ దహనం అనంతరం ప్రజలు పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. పలు ప్రాంతాల్లో విజయ దశమి వేడుకలను సోమవారం జరుపుకోగా, కొన్ని చోట్ల మంగళవారం నిర్వహించారు. ముస్లింజంగ్ వంతెన వద్ద గల భూలక్ష్మి ఆలయం, రాంకోఠిలోని శ్రీ శక్తి గణపతి, అబిడ్స్‌లోని మహాలక్ష్మి, హిందీనగర్‌లోని దుర్గామాత ఆలయం, చుడీబజార్‌లోని వినాయక ఆలయం, చాదర్‌ఘాట్‌లోని సాయిబాబా ఆలయం, సీతారాంబాగ్‌లోని దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. పురానాపూల్, బషీర్‌బాగ్‌లోని శ్రీకనకదుర్గా శ్రీనాగలక్ష్మి ఆలయం వద్ద, అబిడ్స్‌లోని మహాలక్ష్మి ఆలయం వద్ద, రాణి అవంతిబాయి భవన్ వద్ద రావణ దహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గోషామహల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి నందకిశోర్ వ్యాస్ బిలాల్, నగర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్, గోషామహల్ ఎమ్మెల్యే టి.రాజాసింగ్, మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్‌రాథోడ్, మాజీ కార్పొరేటర్లు పరమేశ్వరిసింగ్, ముఖేశ్‌సింగ్, కార్వాన్ బీఆర్‌ఎస్ అభ్యర్థి మిత్రకృష్ణ పాల్గొన్నారు.

సుల్తాన్‌బజార్, అక్టోబర్ 24 : విజయ దశమిని పురస్కరించుకొని మంగళవారం అమ్మవారి ఆలయాల్లో పూజలు, అభిషేకాలు, చండీ హోమాలను నిర్వహించారు. విజయనగర్ కాలనీలోని శ్రీ హనుమాన్ దేవస్థానం ఆవరణలోని శ్రీ బాలత్రిపుర సుందరి ఆలయంలో అమ్మవారిని రాజ రాజేశ్వరీ దేవి అలంకరించారు. పూజలు,చండీ హోమం నిర్వహించామని ఆలయ ఈవో శ్రీనివాస శర్మ పేర్కొన్నారు. ఆలయ ఈవోతో పాటు అమ్మవారి ఆలయ అర్చకులు వైదిక నిర్వాహకులు అశోక్ జోషి, శివాలయం అర్చకులు శ్రీనివాస శర్మ, రామాలయం అర్చకులు రాజ్‌కుమారాచార్యులు, హనుమాన్ ఆలయం అర్చకులు రామేశ్వర్ జోషి, వేద పండితులు గిరిధర్‌జోషి, విజయకుమార్ శర్మ, దినేశ్ శర్మ పాల్గొని వేద మంత్రోచ్చరణాలతో హోమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో విజయనగర్ కాలనీ డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షులు గోప అభిషేక్ రాజ్, హనుమాన్ ఆలయ మాజీ ట్రస్ట్ చైర్మన్ గోప శ్వేత, బీఆర్‌ఎస్ నాయకులు మురళి, మాజీ ఆలయ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు. విజయనగర్ కాలనీలోని దేవునికుంట శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్‌పర్సన్ ఉషారాణి ఆధ్వర్యంలో శ్రీనివాస కల్యానం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రోచ్చరణాల మధ్య చండీహోమాన్ని నిర్వహించారు. శ్రీ పెద్దమ్మతల్లి, బంగారు మైసమ్మ ఆలయాల్లో రాజరాజేశ్వరీ దేవి అలంకరణలో అమ్మవారు పూజలందుకున్నారు.



విజయనగర్ కాలనీలోని బాల త్రిపుర సుందరి దేవి ఆలయంలో శ్రీ రాజ రాజేశ్వరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



విజయనగర్ కాలనీలోని దేవునికుంట శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనివాస కల్యాణంలో భాగంగా చండీహోమం నిర్వహిస్తున్న అర్చకులు, ఆలయ ఈవో, ఆలయ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషారాణి,సభ్యులు



శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా అమ్మవారు



రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్‌ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్ గౌడ్

**- అబిడ్స్, అక్టోబర్ 24**



మంగళ్‌హాట్ మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్ ఏర్పాటు చేసిన శమీ పూజలో పాల్గొన్న గోషామహల్ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి నందకిశోర్ వ్యాస్ బిలాల్, నగర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్



విజయదశమి సందర్భంగా ఆయుధ పూజ నిర్వహిస్తున్న గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ **- అబిడ్స్, అక్టోబర్ 24**



విజయదశమి సందర్భంగా శమీ పూజ నిర్వహిస్తున్న జామ్‌సింగ్ వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ప్రతినిధులు **- అబిడ్స్, అక్టోబర్ 24**



గుడిమల్కాపూర్‌లోని హిందూ ధార్మిక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దసరా వేదికపై అతిథులను సన్మానిస్తున్న మాజీ కార్పొరేటర్ బంగారి ప్రకాశ్, సమితి అధ్యక్షుడు సి. గంగాధర్, ప్రతినిధులు ముఖేశ్, ధీరజ్ **- కార్వాన్, అక్టోబర్ 24**



విజయదశమి పురస్కరించుకొని ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణికాలనీలో శమీ పూజ చేశారు. బీఆర్‌ఎస్ యాకుత్‌పుర ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ స్వప్న రెడ్డి, సింగరేణి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

**- సైదాబాద్, అక్టోబర్ 24**



దసరాను పురస్కరించుకొని కార్వాన్ రాంసింగ్‌పురాలోని కాచిసంఘం ఆధ్వర్యంలో స్వాగత వేదిక పై మాట్లాడుతున్న కార్వాన్ బీఆర్‌ఎస్ అభ్యర్థి మిత్రకృష్ణ



కార్వాన్‌లోని అన్నపూర్ణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, ఆలయ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్